www.vastavam.in

# వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక
ఎడిటర్: దండుగుల శ్రీనివాస్

News you can trust

| సోమవారం | 09-06-2025 |

వాస్తవం వెబ్ మీడియాకు
5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నర్రా రాములు
సివిల్ కాంట్రాక్టర్
Cell : 88854 96776

రూపని సందీప్
సివిల్ కాంట్రాక్టర్
Cell : 9000502889

SRI KRISHNA INFRA DEVELOPERS
REAL ESTATE & VENTURE DEVELOPERS
HYDERABAD.



# ఇందూరు మంత్రి... పీసీసీ చీఫ్...!

## ఉమ్మడి నిజామాబాద్‌కు ఇక ఆయనే అన్ అఫీషియల్ మినిష్టర్..!!

**ఎమ్మెల్సీ తరువాత మంత్రి కావాలనుకున్నాడు మహేశ్. కానీ ఆయనకు పీసీసీ చీఫ్ పదవి వరించింది. ఇక మంత్రిగా చాన్స్ మిస్సయిందని బాధపడ్డాడు. కానీ అతనికి వరుసగా కాలం కలిసి వస్తోంది. పార్టీ కమిటెడ్ వర్కర్‌గా, చాలా ఓపికతో పార్టీ కోసం నిలబడ్డ బీసీ నేతగా అధిష్టానం వద్ద గౌడ్‌కు మంచి పేరుంది. అందుకే ఆయన ఓపికకు, సహనానికి, సీనియారిటీకి, సిన్సియారిటీకి సరైన సమయంలో అధిష్టానం మంచి గుర్తింపునిస్తూ వస్తోంది.**

(దండుగుల శ్రీనివాస్)

అర్బన్ ఎమ్మెల్యే కావాలనుకున్నా.. అధిష్టానం టికెటిచ్చి సహకరించినా విజయం వరించలేదు. కానీ అర్బన్ రాజకీయాలపై మహేశ్‌కు చాలా ఆసక్తి. ఎమ్మెల్సీ దక్కించుకుని ఇందూరు పై పట్టు సాధిస్తున్న తరుణంలోనే మంత్రిగా కూడా చాన్స్ కోసం ప్రయత్నం చేశాడు. కానీ అనూహ్యంగా అతనికి పీసీసీ చీఫ్ పగ్గాలు కట్టబెట్టింది అధిష్టానం. సామాజిక సమీకరణలు కలిసి రావడం, సీఎం రేవంత్ సపోర్టుగా నిలబడంతో అది సాధ్యమయ్యింది. ఇక కులగణనను అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ పార్టీ తీసుకున్నది. తెలంగాణ సర్కార్ దీన్ని చేసి మరీ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచింది. ఈ క్రమంలో కులాల సమతుల్యత పాటించడం అనివార్యతగా మారింది. అందుకే మంత్రివర్గ విస్తరణలో పూర్తిగా రెడ్లకు చెక్ పెట్టింది అధిష్టానం. దీంట్లో భాగంగా నిజామాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఖాయమని చెబుతూ వచ్చారు. కానీ ఈ సమీకరణలో ఆయన పేరు గల్లంతైంది. అది మహేశ్‌కు కలిసి వచ్చింది. ఇందూరు నుంచి పీసీసీ చీఫ్‌గా ఉన్న కారణంగా ఆయనే ఇప్పుడు అనధికార మంత్రి. అర్బన్ ఇంచార్జిగా షబ్బీర్ అలీ ఉన్నా.. ఆయన ఇక్కడ చుట్టపు చూపుగానే వస్తూ వెళ్తున్నాడు. ఆయన మనసంతా కామారెడ్డిపైనే. ఈ మారిన సమీకరణలు మహేశ్‌కు మంచిగా కలిసి వచ్చాయి. మొన్నటి వరకు అనఫిషయల్ మంత్రిగా కొనసాగిన సుదర్శన్‌రెడ్డిని అధికార యంత్రాంగం పక్కన పెట్టనుంది. ఆయన ఇప్పుడు నిమిత్తమాత్రుడు. ఇకపై అన్నీ తానై ఉమ్మడి జిల్లాను నడిపించనున్నాడు మహేశ్. ఒకవైపు కీలకమైన పీసీసీ చీఫ్ పదవి దక్కించుకున్న మహేశ్.. ఇప్పుడు సొంత గడ్డలో తనే ఓ మంత్రిగా కూడా చెలామణి కానున్నాడు.

# నిజామాబాద్‌కు మంత్రి పదవి లేనట్టే..!

## పాపం.. సుదర్శన్ రెడ్డి....!

**రాజకీయ జీవిత చరమాంకంలో దీన స్థితి..!**

**రెడ్డి కావడం ఓ కారణమైతే...**

**నిజామాబాద్‌కు పీసీసీ చీఫ్‌ను ఇవ్వడం మరో ప్రధాన కారణమా...?**



(దండుగుల శ్రీనివాస్)

రాజకీయ జీవిత చరమాంకంలో ఘోర, దీన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చింది సుదర్శన్‌రెడ్డికి. అతను సీనియర్ కాంగ్రెస్ లీడర్, మాజీ మంత్రి. అంతకు మించి సీఎంకు సన్నిహిత బంధువు కూడా. రెడ్డి కాంగ్రెస్‌లో ఆ తోకనే కలిసి వస్తుందనుకున్నాడు. తప్పుకుండా తనకు మంత్రి పదవి ఖాయమని రోజులు లెక్కిస్తున్నాడు. నేడు, రేపు అంటు ఎదురుచూస్తున్నాడు. కానీ ఆ రెడ్డి కీరిటం కాలేదు కదా ముళ్ల కిరీటమై కూర్చుంది. రెడ్ల కాంగ్రెస్‌లో ఇక రెడ్లకు స్థానం లేదు అని అధిష్టానం తెగేసి చెప్పేసిన దరిమిలా రెండో విడత మంత్రివర్గ విస్తరణలో ఆయన పేరు లేదు. ఇక మిగిలిన మూడు స్థానాల్లో కూడా ఆయన పేరు ఉండబోదని తెగేసి చెబుతున్నాయి ఏఐసీసీ వర్గాలు. అంటే.. ఇందూరు జిల్లాకు మంత్రి ప్రాతినిథ్యమే ఉండదా..? ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి ఉండకపోతే ఎట్లా..? అని అనుకోవచ్చు. ఈ సమీకరణతోనే ఎంతో ధీమాగా ఉన్నాడు మొన్నటి వరకు సుదర్శన్‌రెడ్డి. కానీ .. అది తలకిందులైంది. మంత్రివర్గంలో రెడ్లు ఎక్కువ కావడం ఒక కారణమైతే.. జిల్లాకు పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్‌కు అధిష్టానం అవకాశం కల్పించింది. దీంతో అంత పెద్ద పోస్టు ఇచ్చిన తరువాత ఇక జిల్లాకు ప్రత్యేకంగా ఓ మంత్రి అవసరం లేదనే భావనకు అధిష్టానం వచ్చేసింది. దీంతో నిజామాబాద్ జిల్లాకు గతంలో కనివినీ ఎరుగని రీతిలో మంత్రి ఉండదన్న మాట. పాపం సుదర్శన్‌రెడ్డి... ఏదో లాస్ట్ సారి. .ఓ సారి మంత్రి అయి ఇక రాజకీయ జీవితాన్ని ముగిద్దామనుకున్నాడు. కానీ ఆ ఆశ నేరవేరకుండానే ఆయన జీవితాన్ని... సారీ.. రాజకీయ జీవితాన్ని ముగించేసింది అధిష్టానం.





**ఆగి ఆగి.. ఆపి ఆపి.. మూడు మంత్రి పదవులను మాత్రమే భర్తీ చేసి.. ఇందులోనూ తీవ్ర సస్పెన్స్‌ను మెయింటేన్ చేసింది. అధిష్టానం. గడ్డం వివేక్‌కు మంత్రి పదవి రాకుండా సీఎం రేవంత్‌రెడ్డి చివరి వరకు అడ్డుకున్నాడు. కానీ రాహుల్ కోటాలో వివేక్‌కు మంత్రి పదవి దక్కింది. వివేక్‌కు ఇస్తే మాదిగ సామాజికవర్గం నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని సీఎం చెప్పినా వినలేదు.**

# అరచేతిలో బెల్లం పెట్టారు..!

## మోచేతిని నాకమంటారు..!!

### మరో విస్తరణ ఉత్తదే..

**మూడు బెర్త్‌ల భర్తీలో తీవ్ర సస్పెన్స్‌ను మెయింటేన్ చేసిన అధిష్టానం..**

**మరో మూడు ఇప్పట్లో చేయరు..**

**ఆశావహులను ఆశల పల్లకిలో ఊరేగించే వ్యూహం..**

**రాహుల్ కోటాలో వివేక్‌కు మంత్రి పదవి...**

**సీఎం చివరి వరకు అడ్డుకునే యత్నం..**

**కవ్వనపల్లి ప్లేస్‌లో అడ్లూరి లక్ష్మణ్‌కు ఇచ్చి సీఎంకు షాక్ ఇచ్చిన అధిష్టానం..**

**ఇక మంత్రి పదవి ఆశలు వదులుకోవాల్సిందే..**

(దండుగుల శ్రీనివాస్)

వివేక్ ఇస్తే మాదిగకు కచ్చితంగా ఇవ్వాల్సిందేనని రేవంత్ పట్టుబట్టి కవ్వంపల్లి పేరును సూచించాడు. అయితే సీఎం చెప్పిన పేరును విన్నట్టే విన్న అధిష్టానం.. చివరి నిమిషంలో అడ్లూరి లక్ష్మన్ పేరును లిస్టులో చేర్చింది. ఇది ఊహించని పరిణామం. ఇక్కడి పెద్దలకు కూడా మాట ముచ్చట చెప్పకుండానే ఇలా మూడో లిస్టు కూర్పును చేశారు. మరోవైపు అలక పానుపెక్కిన అసంతృప్తులను బుజ్జగించే పనిలో పడ్డ మీనాక్షి నటరాజన్... మిగిలిన మూడింటిలో మీకిస్తాం అంటే మీకిస్తాం అని చెబుతూ వచ్చారు. కానీ మరో విస్తరణ ఉత్తదేనని వారికి తెలుసు. వీరికే తెలియదు. అరచేతిలో బెల్లం పెట్టారు. మోచేతితితో నాకిచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అంతే.

# హైదరాబాద్‌కు చేరిన ప్రభాకర్ రావు



**వాస్తవం, హైదరాబాద్:**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు 15 నెలల తర్వాత స్వదేశానికి తిరిగి వచ్చారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనను ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం అధికారులకు సమాచారం అందించారు. అవసరమైన క్లియరెన్స్ వచ్చిన తర్వాత ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని సమాచారం.